డివిజన్లలో సమస్యల పరిష్కారమే లక్ష్యం:ఎమ్మెల్యే

కాప్రాడివిజన్ కృపావిల్లాస్, చంద్రపురి ఎక్స్‌టెన్షన్ కాలనీల్లో పర్యటించిన సందర్భంగా స్థానికులతో సమావేశమై సమస్యలు వింటున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, మార్చి 19: నియోజకవర్గం పరిధిలోని డివిజన్లలో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కాప్రాడివిజన్ పరిధిలోని కృపావిల్లాస్, చంద్రపురి ఎక్స్‌టెన్షన్ కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. ముఖ్యంగా తాగునీరు, సీసీ రోడ్లు, భూగర్భడ్రైనేజీ, మ్యాన్‌హోల్స్ మరమ్మతులకు సంబంధించిన పరిష్కరించాలని ఎమ్మెల్యేనుకాలనీవాసులు కోరారు. ఈ మేరకు వారు వినతిపత్రాలు ఇచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నవీన్‌గౌడ్, కృపావిల్లాస్ కాలనీ, చంద్రపురి ఎక్స్‌టెన్షన్ కాలనీల ప్రతినిధులు,స్థానికులుపాల్గొన్నారు.



బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

'మల్కాజిగిరి'లో రాగిడిని గెలిపిస్తాం..

మల్కాజిగిరి, మార్చి 19: బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ ఎన్నికల ప్రచార నిర్వహణపై ఎమ్మెల్యే నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదనే చర్చ ప్రజల్లో జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెపార్టీ ప్రజలను మభ్యపెట్టడానికి ఆరు గ్యారెంటీలను అమలుపరుస్తామని అన్నారు. దరఖాస్తుదారులు మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారని అన్నారు. తప్పుడు వాగ్దానాలు చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని, పార్లమెంట్‌లో ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను కార్యకర్తలు ఓటర్లకు వివరించాలని సూచించారు. గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌలికర్ శైలేందర్, దినేష్‌కుమార్, రామ్‌యాదవ్, కాశీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

పరీక్షల కేంద్రం వద్ద అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్.

శామీర్‌పేట, మార్చి 19 : పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా పరీక్షల నిర్వహించా లని కలెక్టర్ గౌతమ్ సూచించారు. శామీర్‌పేట మండలం అలియాబాద్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించి పరీక్ష సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్‌తో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లను కేంద్రంలోకి అనుమతించొద్దని, విద్యార్థులతో పాటు సిబ్బందిని తనిఖీ చేసిన తర్వాతనే అనుమతించాలన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో వైద్య శిబిరం, తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో మొత్తం 46766 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 46643 మంది, 17 మంది ప్రైవేటు విద్యార్థులకు 7 మంది పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణ

నేరేడ్‌మెట్, మార్చి 19 : ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీ సం క ట విమోచన ఆంజనేయస్వామికి మంగళవారం ఆలయ అర్చకులు తులసి వేంకటరమణా చార్యులు ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

మహిళ అదృశ్యం

కేతావత్ అంజలి (ఫైల్)

నేరేడ్‌మెట్, మార్చి 19: మహిళ అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదులు కథనం ప్రకారం...నేరేడ్‌మెట్ సీబీఎన్ కాలనీలో నివాసం ఉంటున్న కేతావత్ అంజలి (21) గృహిణి. ఈనెల 17న ఇంటి నుంచి బయటికు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె కోసం వెతికినా ఆచూకీ తెలియలేదు. నేరేడ్‌మెట్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

13వ వార్డులో డ్రైనేజీ పనులు పరిశీలన

13వ వార్డులో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్.

ఘట్‌కేసర్,మార్చి19: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 13వ వార్డులో రూ.9లక్షలతో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ మంగళవారం పరిశీలించారు.

మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డుల్లో డ్రైనేజీలను పటిష్ట చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రవీందర్,అధికారులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 185 మందికి ఉద్యోగాలు

ఘట్‌కేసర్,మార్చి19: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్‌లోని సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం మెగా జాబ్ మేళాను నిర్వహించారు. మొత్తం 10 కంపెనీలు ఈ మేళాలో పాల్గొనగా, 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 185 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈమేరకు నియామక పత్రాలను వారికి అందజేశారు.

కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నీలంసింగ్ ,పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శివ కేషవ రెడ్డి,ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ఉదయ్ కిరణ్,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఇంటర్వ్యూ చేస్తున్న కంపెనీ ప్రతినిధులు.

పంటల సాగులో మెళకువలు పాటించాలి

మూడుచింతలపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

శామీర్‌పేట, మార్చి 19: రైతులు సాగు విధానంలో అధికారుల సలహాలు, సూచనలతో పాటు మెళకువలు పాటించాలని రైతుశిక్షణ కేంద్రం వ్యవసాయఅధికారిఎస్. మాధవిలత సూచించారు.

మూడుచింతలపల్లిలోని రైతువేదికలో వరిలో యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మట్టి పరీక్షల లాభాలు, ఫలితా ల ఆధారంగా ఎరువుల వాడకం, వర్మీకంపో స్ట్ లాభాలను వివరించారు. ఈ కార్యక్రమం లో ఏడీఏ వెంకటరాంరెడ్డి, ఏఈవోలు కృష్ణవేణి, సుధీర్‌కుమార్,రైతులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

సాయిరాంనగర్‌లో బోరుకు మోటారును బిగిస్తున్న దృశ్యం

కాప్రా, మార్చి 19: వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్టు కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు అన్నారు. డివిజన్ పరిధిలోని సాయిరాంనగర్‌లో ఇటీవల బోరు మోటారు దెబ్బతినడంతో దాన్ని మరమ్మతు చేయించి మంగళవారం జలమండలి మేనేజర్ రోహిత్, ఇతర సిబ్బంది బోరుకు బిగించేపనులను చేపట్టగా సదరు పనులను కార్పొరేటర్ స్వర్ణరాజు ఆ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా తాగునీటితో పాటు పలు ప్రాంతాల్లో బోరు నీటిని కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో శ్రీకాంత్‌గౌడ్, పవన్, సోమ్‌నాథ్, గోగారావు, నరేందర్, బాబు, అలీ, మహిళలు పాల్గొన్నారు.

దేశంలో మళ్లీ నరేంద్రమోదీ నాయకత్వమే వస్తుంది

మాట్లాడుతున్న మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్

కీసర, మార్చి 19: దేశంలో ప్రజలంతా నరేంద్రమోదీ నాయకత్వాన్ని మళ్లీ కోరుకుంటున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. కీసర మండలం కరీంగూడ గ్రామంలో మంగళవారం తెలంగాణలో ప్రశ్నిస్తున్న రైతు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరు నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారానికి అపూర్వంగా స్వాగతం పలుకడం జరిగిందన్నారు. దేశంలో నరేంద్ర మోదీ ఉంటే దేశ ఆర్థిక పరిస్థితి మరింతగా మెరుగ్గా ఉంటుందన్నారు. మల్కాజిగిరి చౌరస్తాలో లక్షలాది మంది ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. 20 రోజుల నుంచి ఎన్నికల ప్రచారంలో ఈ దఫాలో కూడా నరేంద్రమోదీయే దేశ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని, మోదీ ప్రధాని అయితే దేశ అభ్యున్నతి, దేశ భద్రత, దేశ ఎదుగుదల ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు విక్రమ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జిల్లా, మండల బీజేపీ దేశం మల్లేశ్ గౌడ్, వెంకట్‌రెడ్డి, తిరుమలరెడ్డి,పలు గ్రామాల నేతలు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో వాహనాల తనిఖీ

అంబేద్కర్ చౌరస్తాలో కారును తనిఖీ చేస్తున్న సీఐ సైదులు,సిబ్బంది

ఘట్‌కేసర్,మార్చి19: పార్లమెంట్ ఎన్నికల కోడ్‌లో భాగంగా ఘట్‌కేసర్ పోలీసులు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. పోలీస్టేషన్ పరిధిలో మంగళవారం సీఐ సైదులు సిబ్బందితో కలిసి ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని ఆపి పత్రాలను పరిశీలించారు. కార్లు,ఇతర పెద్ద వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి పంపించారు.వాహన తనిఖీల్లో ఎలాంటి డబ్బులు,మత్తు పదార్థాలు లభించలేదని సీఐ తెలిపారు.

బీరప్పగడ్డ వెస్ట్‌కాలనీ నూతన కార్యవర్గం

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు వీరే..

ఉప్పల్, మార్చి 19:బీరప్పగడ్డ వెస్ట్ కాలనీ అసోసియేషన్ సమావేశం బీరప్పగడ్డ కమ్యూనిటీహాల్‌లో మంగళవారం నిర్వహించారు. కాలనీ ప్రతినిధి సామల నాగరాజు అధ్యక్షత జరిగిన సమావేశంలో కాలనీ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాచకొండ శివకుమార్, కార్యదర్శులుగా పిట్ల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో అభివృద్ధి, సంక్షేమానికి తమవంతు తోడ్పాటు అందిస్తామన్నారు.కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యంకు ఘన నివాళి

రామంతాపూర్,మార్చి 19: ఉప్పల్ డివిజన్ దేవేందర్‌నగర్‌కాలనీలో మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతిని నిర్వహించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెల వినోద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ ఐద్వా కమిటీ నాయకురాలు జె. లలితా,ఆర్ ఊర్మిళ, జి. పద్మ, చందన, ఉమాదాస్.లావణ్య,అనిల్‌కుమార్,సునిల్‌కుమార్,డి. మోహన్ పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఐద్వానాయకురాళ్లు.

డివిజన్‌లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

జవహర్‌నగర్, మార్చి 19: నీటి ఎద్దడి లేని డివిజన్‌గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ మునిగల సతీష్‌కుమార్ అన్నారు. కార్పొరేషన్‌లోని శ్రీరామ్‌నగర్‌కాలనీలో నీటి ఎద్దడి ఉందని కాలనీవాసులు కార్పొరేటర్ సతీష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ సమస్యను మంగళవారం అధికారులతో సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, డ్రైనేజీ, సీసీరోడ్ల పనులతో రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని అన్నారు. అనంతరం హెచ్‌ఎమ్‌డబ్ల్యూఎస్ అధికారులు సాయినాథ్, కౌశిక్‌లతో కలిసి డివిజన్‌లో పర్యటించి నీటి ఎద్దడి సమస్యను తెలుసుకుని సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మియాదవ్, విజయ, పద్మ, రాధిక, సంపత్‌యాదవ్, వెంకటచారి, బాబు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి నీటి ఎద్దడి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సతీష్‌కుమార్

పేదల కోసం లయన్స్ క్లబ్ కృషి హర్షణీయం

రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

చర్లపల్లి, మార్చి 19: పేదల ఆరోగ్య పరిరక్షణకు లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం హర్షణీయమని చర్లపల్లి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్, ఆఫీసర్స్ కాలనీలోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఆవరణలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఏఎస్‌రావునగర్, లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా, ఏఎస్‌రావునగర్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఇన్‌స్పెక్టర్‌రవీందర్ ప్రారంభించారు. అనంతరం వైద్యులు హేమంత్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసి రోగులకు ఉచితంగా మందులనుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యాదగిరి, క్లబ్ ప్రతినిధులు విజయ్‌కుమార్, సురేశ్‌కుమార్, వరప్రసాద్, చందన్‌రాజు, డాక్టర్ హరిగోపాల్, శ్రీదేవి, నాగన్న, సత్తిరెడ్డి, భిక్షపతి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ ఇండ్లు కేటాయించాలి

కీసర, మార్చి 19: అర్హులైన వారికి డబుల్‌బెడ్ ఇండ్లను మంజూరు చేయాలని నర్సంపల్లి గ్రామానికి చెందిన స్థానిక నేతలు మంగళవరం కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు కీసర మండలం యాద్గార్‌పల్లిలో ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లల్లో నర్సంపల్లి గ్రామానికి చెందిన 5గురికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లను స్థానికులకు కాకుండా ఇతరులకు ఇచ్చారని, వారు ఆ ఇండ్లను వారు అమ్ముకోవడం జరిగిందని ఆర్డీవోకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్డీవో స్పందించి అనర్హులకు కేటాయించిన ఇండ్లను రద్దు చేసి గ్రామంలో మళ్లీ రీసర్వే చేసి అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపల్లి గ్రామానికి చెందిన నాయకులు ఉన్నారు.

ఆర్డీవో ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న గ్రామస్తులు

పోలీసులు అదుపులో గంజాయి విక్రేతలు

మేడ్చల్, మార్చి 9: గంజాయి విక్రేతలను ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు.మధ్యప్రదేశ్‌లోని మోగంజ్ జిల్లా రత్న గామా గ్రామానికి చెందిన చెందిన కోల్ నీలేష్, పశ్చిబెంగాల్ రాష్ట్రం హుగ్లీ జిల్లా చాంప్‌దానికి గ్రామానికి చెందిన సోను కుమార్ ప్రసాద్ మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామంలో నివాసం ఉంటున్నారు. సోమవారం నమ్మదగిన సమాచారం మేరకు ఎస్వోటీ పోలీసులు వారిని తనిఖీ చేయగా 2.5 కిలో గంజాయి లభించింది. విచారించగా ఒరిస్సా నుంచి గంజాయిను తీసుకువచ్చి, మేడ్చల్, పరిసర ప్రాంతాల్లోని కూలీలకు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. వారిని అదుపులోకి తీసుకొని, మేడ్చల్ పోలీసులకు అప్పగించారు.

పెళ్లింట దొంగతనం

మేడ్చల్, మార్చి 19: పెళ్లింట దొంగతనం జరిగిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కిష్టాపూర్‌లో జరిగింది. సీఐ సత్యనారాయణ కథనం ప్రకారం...మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌కు చెందిన రమేశ్ కూతురు వివాహం ఆదివారం జరిగింది. సోమవారం పెళ్లి కొడుకు తరుపువారు ఓ ఫంక్షన్‌హాల్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేయగా రమేశ్ కుటుంబ సభ్యులు, బంధువులు ఇంటికి తాళం వేసి, విందుకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన గుర్తు తెలియని దుండగలు ఇంటి తాళం పగులగొట్టి అల్మారాలో ఉన్న 4తులాల బంగారం, 60 తులాల వెండి, నగదును ఎత్తుకెళ్లారు.రమేశ్ కుటుంబ సభ్యులు ఇంటి వచ్చే సరికి తాళం పగులగొట్టి ఉంది.ఇంట్లోకి వెళ్లి బీరువా చూడగా బంగారం, వెండి చోరీ జరిగినట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

హోరాహోరీగా డిఫెన్స్‌కాలనీ హౌసింగ్ సొసైటీ ఎన్నికలు

నేరేడ్‌మెట్, మార్చి 19: నేరేడ్‌మెట్ డివిజన్‌లోని డిఫెన్స్‌కాలనీ హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మంగళవారం డిఫెన్స్‌కాలనీ సొసైటీ కార్యాలయంలో రెండు గ్రూపుల మధ్య హోరాహోరీగా ఎన్నికలు జరిగాయి. ఈ మేరకు ఐఏ రాజారావు, ఎం. చంద్రశేఖర్ రాజు, దొమ్మేటి నాగేశ్వర్‌రావు, వొర్లగడ్డ శుభకృష్ణారావు, ఉషా అశోక్‌కుమార్, నిర్మల నిరంజని, డి. త్రిలోక్ కుమార్ అత్యధిక మెజార్టీతో చోటు కూరి శివయ్య, ప్రకాష్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సాంబశివరావు, జయశ్రీ, సుందర్‌రావుపై గెలుపొందారు. అనంతరం గెలుపొందిన వారికి ఎన్నికల అధికారి వి. పద్మ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ డిఫెన్స్‌కాలనీలో డ్రైనేజీ, వాటర్, సీసీ రోడ్లు, విద్యుత్ తదితర సమస్యలు స్థానిక నాయకుల అండదండలతో కాలనీలో పలు సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

ఎన్నికల్లో గెలుపొందినవారికి ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎన్నికల అధికారి వి. పద్మ

పబ్లిక్ స్కూల్‌కు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

లక్కీడిప్ ద్వారా ఎంపిక చేస్తున్న రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

రామంతాపూర్,మార్చి 19: హైదరాబాద్, బేగంపేట పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతి చదివేందుకు ముగ్గురు షెడ్యూల్ కులాల విద్యార్థులు ఎంపికైనారు. 2024,25 సంవత్సరానికి గాను 1వ తరగతిలో ప్రవేశాలకు 29 మంది షెడ్యూల్ కులాల బాల బాలికలు దరఖాస్తు చేసుకున్నారు. అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కార్యాలయంలో లక్కీడిప్ ద్వారా ముగ్గురు విద్యార్థులు మిథాలి రాజ్ బేగంపేట,ఆద్యవల్లింపుల బేగంపేట, నీతికఆముక్తమాలదలు రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌కు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రామారావు,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్,మార్చి19: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల ప్రజా ప్రతినిధులు,పార్టీ శ్రేణులు,ప్రజలు మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ,తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.అనంతరం పలువురు తమ ఇండ్లల్లో జరిగే గృహప్రవేశాలు,వివాహాలకు,మల్లన్న జాతర వంటి శుభకార్యాలల్లో పాల్గొనాలంటూఆహ్వాన పత్రికలను అందజేశారు.

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: MALKAJGIRI
C.M.A.SR.NO. 1 OF 2024
Between:-
1) Lakampally Santosh Kumar, S/o. Late L.Balkrishan Sayanna @ Balakishan Aged about 43 Years, Occ; Pvt Employee,
2) Lakampally Lava Kumar, S/o. Late L.Balkrishan Sayanna @ Balakishan Aged about 41 Years, Occ; Business,
3) Lakampally Pradeep Kumar, S/o. Late L.Balkrishan Sayanna @ Balakishan Aged about 39 Years, Occ; Bsiness (All are R/o. H.No.14-169/1 Raja Srinivas Nagar Colony Opp Andhra Bank New Mirjalguda, Malkajgiri, Medchal-Malkajgiri Dist 47).
...Appellants/ Petitioners
And
1) H.S.B.C. BANK
Represented by its ManagerSomajiguda Branch,Somajiguda, Hyderabad-500082
2) ANDHRA BANK Now Called As UNION BANK
Represented by its Manager, Metpally Branch, Jagital, Karim Nagar, District - 505325
3) TATA MUTUAL FUND
Represented by its Manager Nerella House, 1st Floor, Nagarjuna Hills, Panjagutta, Hyderabad-500082
4) ALL CONCERN
...Respondents/Respondents
NOTICE
Please take notice that the Appellants herein has filed the above appeal to declare the appellants are legal successors /legal heirs of Late L.Balkrishan Sayanna @ Balakishan is the father of the appellants No. 1,2 & 3. The above appeal is posted to **01.4.2024**. Any person/persons having any objection or claim in respect of declaration of the appellants are legal successors /legal heirs of Late L.Balkrishan Sayanna @ Balakishan, may approach the Hon'ble Court in person or through Advocate, on the said date at **10.30 AM,** failing which the appeal will be decided treating as no objection by any person/persons.
// BY ORDER OF THE COURT //
T SHAM KUMAR
Advocate
H No 10-235 Vasantha Puri Colony, Malkajgiri, Medchal-Malkajgiri -District-500047. Ph: **9441000006**